సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 24, జనవరి 2024 పేజీలు - 8

## నేడు మండలంలో

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్యటన

మునుగోడు, మేజర్‌న్యూస్ : నేడు మండలంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భిమనపల్లీ సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09:00 గంటలకు మండలంలోని కొంపల్లి గ్రామంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాల అదనపు గదుల ప్రారంభోత్సవము కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం10:30లకు ఊకోండి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు అని తెలిపారు.అధికారులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాలను విజయ చేయగలరు అని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించాలి

## ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యేయ బాలు నాయక్ నియోజకవర్గంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యానికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రికి చేరుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యం అందించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్య శాఖ అధికారులకు, డాక్టర్లకు, ఆదేవాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ ఎంపీపీ జాని యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పిరందాసు కృష్ణయ్య, వెంకటయ్య గౌడ్, డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, రాములు నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే నేనావాత్ బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో రూ.20 లక్షలతో మంజూరైన ఎస్సీ కమ్యూనిటీ హాల్, ప్రైమరీ పాఠశాల భవన నిర్మాణలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అమలు చేయుటకు తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతి సాధించిందన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పరిపాలన సాగించారనీ ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాచారం .యాదయ్య గౌడ్, సహకార సంఘం చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో శంషుద్దీన్, వివిధ శాఖల అధికారులు ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్లు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి



చండూరు, మేజర్‌న్యూస్ ః ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధలు నేర్చుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కవిత, ఏ సి డి పి ఓ వెంకటమ్మలు అన్నారు. మంగళవారం మండలంలోని ఉడతల పల్లి, కోటయ్య గూడె, పడమటి తాళ్ల, గట్టుప్పల్ మండలంలో పలు అంగన్వాడీ సెంటర్లలో బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తహీనత రాకుండా రాగి జావా లాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, అమ్మాయిల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న బాల కార్మికత, అత్యాచారాలు, బాల్యవివాహలు, నిరక్షరాస్యతపై బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలు రోజూ యోగ ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుతనం ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు కాదారి, జగదీశ్వరి, సునీత, మౌనిక, విజయనిర్మల, అస్మా బేఘం, మనెమ్మ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైనర్ బాలుడి పై హత్యాయత్నం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : మైనర్ బాలుడిపై హత్యాయత్నం చేసిన ఘటన భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై విక్రం రెడ్డి, బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పురపాలక కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన మైనర్ బాలుడు (14) స్థానిక మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. అదే కాలనీలో ఆదర్శ పాఠశాలలో చదువుతున్న అమ్మాయితో మైనర్ బాలుడు చనువుగా ఉంటున్నాడని కక్ష పెంచుకున్న అమ్మాయి అన్న రామచెర్ల వినయ్ సోమవారం రాత్రి ముక్తాపూర్ జరిగిన శ్రీరాముడి ఊరేగింపులో విద్యార్థి తన స్నేహితుడైన వర్షిత్ బైక్ పై వెళ్ళాడు.పాతకోట సమీపంలో వినయ్ తన స్నేహితులతో కలిసి వచ్చి బెదిరించి ముక్తాపూర్ సమీపాన ఉన్న రైతు పొలంలోకి తీసుకెళ్లారు. అప్పటికే తనతోపాటు వచ్చిన స్నేహితులు వరుణ్, సాయి, శశిధర్, ప్రణీత్, నితిన్, మద్య మత్తులో ఉన్న వారు సుమారు గంటసేపు మైనర్ బాలుడిపై విచక్షణారహితంగా దాడి చేశారు. అంతటితో ఆగకుండా అక్కడే ఉన్న రెండు ఇనుప రార్డులను అప్పటికప్పుడు మంట వేసి వెలిగించి తొడలు, చేతులపై వాతలు పెట్టి ప్రైవేట్ పార్ట్ పై దాడి చేశారు. స్పృహ కోల్పోయిన మైనర్ బాలునికి నీరు తాగించి మరోసారి గొంతును పిసుకుతూ అందరూ కలిసి కూర్చొని రాక్షసానందం పొందారు. వర్షిత్ వెంటనే తన అమ్మానాన్నలకు ఫోన్ చేస్తానని చెప్పడంతో నువ్వే వెళ్లి వారి ఇంటి దగ్గర వదిలేయీ అని వర్షిత్‌కి వార్నింగ్ ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఒంటినిండా వాతలు ఇంటికొచ్చిన కొడుకు పరిస్థితి తల్లిదండ్రులు గమనిం చేసరికి వీపుపై తొడలపై కడుపులో వాతలు కనిపించాయి. అపస్మారక స్థితిలో ఉన్న కుమారుని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి అనంతరము హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రి తరలించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాయతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ విక్రమ్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# టీజీయూఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ

కోదాడ (మేళ్ళచెర్వు), మేజర్ న్యూస్ : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్లు, డైరీలను రామాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. కాంప్లెక్స్ హెచ్ఎం పిన్ని మధు, బానోతు జగ్గు నాయక్, అర్వపల్లి హనుమంతరావు, రెహనా మేడం, సాహెబ్ అలీ, ఎం సత్యనారాయణ, బాలాజీ నాయక్, మస్తాన్, ఉస్మాన్, బాలు నాయక్, ఏడుకొండలు పాల్గొన్నారు.



సూర్య



### ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాలంటే

# పంచాయతీ సెక్రెటరీలు, అధికారులు సమన్వయంతో పని చేయాలి

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరాలంటే పంచాయతీ సెక్రెటరీలు, అధికారులు సమన్వయంతో పని చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కొండూరు. భవాని అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు ఉన్నారు. మొదటిసారి ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ చింతపల్లి మండల సర్వసభ్య సమావేశం కు వచ్చినందుకు ఎంపీపీ. భావాని, పలువురు అధికారులు సర్పంచ్లు ఘనంగా సన్మానించారు. వివిధ శాఖలపై చర్చించారు. వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ,, మహాత్మా గాంధీ జాతీయ పనికి ఆహార పథకం, విద్యుత్ శాఖ,, వైద్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ పై చర్చించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ పై పలురు సర్పంచులు ఎంపీటీసీలు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతి నిధులను గౌరవిస్తూనే ఆయా గ్రామాలకు వెళ్లి పరిశీలించి పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.. ప్రభుత్వ పథకాలు అందరికీ చేరాలంటే అధికారులు బాధ్యతగా చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను గ్రామాలకు పర్యటించేటప్పుడు ఎక్కడ కూడా రేషన్ కార్డు లేదు, ఇల్లు లేదు, ఇంటికి నల్లా రావట్లేదు, పింఛను రావట్లేదు, ఇలాంటి ఫిర్యాదు రావద్దని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. . పార్టీలకతీతంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలు అర్హులకు చేరాలని ఆయన సూచించారు .అదేవిధంగా సర్పంచులను ఎమ్మెల్యే . బాలు నాయక్ సన్మానించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఎమ్మెల్యే బాలునాయక్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు. మొదట చింతపల్లి రాగానే పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించారు. ఎంపీపీ. భవాని పవన్ కుమార్, జడ్పిటిసి కంకణాల. ప్రవీణ వెంకటరెడ్డి, స్థానిక ముచ్చర్ల .యాదగిరి, ఎంపీటీసీ వరలక్ష్మి, సాధానందం ఎమ్మార్వో. శంషుద్దీన్, ఎంపీడీవో రాజు,, అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,తదితరులు ఉన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు పై మంగళవారం అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఎన్నికల అధికారిగా హుజూర్‌నగర్ ఆర్డీ జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెలిగొండ వెంకటేశ్వర్లు సమక్షంలో అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో 14 మంది కౌన్సిలర్‌తో పాటు, ఇద్దరు ఎక్స్ ఆఫీషియా సభ్యులు ఓట్లు ఉండగా మున్సిపల్ చైర్మన్ జయబాబు, ఇద్దరు ఎక్స్ ఆఫీసర్ సభ్యులు, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, గై హాజరైనట్లు తెలిపారు. అవిశ్వాస సమావేశానికి 13 మంది కౌన్సిలర్స్ హాజరై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటు వేశారు. చైర్మన్ జయబాబు పై అవిశ్వాసం నెగ్గినట్లు ఆయన చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు తెలిపామని, తరవాత చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కలెక్టర్ కు నివేదిక పంపిన తర్వాత తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

# గణిత టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన బీసీ గురుకుల విద్యార్థులు

నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలలో పట్టణంలోని రామాపురం మహాత్మ జ్యోతిబాపూలే వెనుక బడిన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పి.శివసాయి ప్రథమ బహుమతి, భరత్ ద్వితీయ బహుమతి పొందారు. ఆ విద్యార్థులను ప్రిన్సిపల్ వెంకటయ్య, గణిత ఉపాధ్యాయుడు వెంకన్న, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా మండల పూజా మహోత్సవం

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : దోరకుంట పరిధిలోని శ్రీ గురుదత్త ధర్మశాస్త్ర హనుమాన్ ఆశ్రమం ఆవరణలో మండల పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వంగీపురం పవన్ కుమార్ చార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. కృష్ణ గురుస్వామి, వెంకట రమణారావు, ఉమామహేశ్వర, రామారావు, శివ పాల్గొన్నారు.

# కోదాడ పీఏసీఎస్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గింది. డీసీఓ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 13 మందికి 11 మంది హాజరయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గినట్లు పలువురు సొసైటీ డైరెక్టర్లు తెలిపారు. బుధవారం సొసైటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక జరిగే అవకాశముంది.

# ఆల్ న్యూ క్రెటా ఆవిష్కరించిన ఎంపీఐ బాబు

### మేనేజర్ చక్రధర్

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : హ్యుందాయ్ సాన్‌సుయ్ వారి ఆల్ న్యూ క్రెటా కారును ఎంపీఐ రాచకొండ బాబు ఆవిష్కరించారు. కొమరబండ వద్ద గల హ్యుందాయ్ షోరూంలో ఆయన మంగళవారం ప్రారంభించారు. మేనేజర్ చక్రధర్ మాట్లాడుతూ క్రెటా ప్రారంభ ధర రూ.11 లక్షల నుంచి 25 లక్షల వరకు ఉంటుందన్నారు. పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో ఉందన్నారు. ఆటోమేటిక్ గేర్ సిస్టం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రమేష్, బాషబోయిన భాస్కర్, హనుమంతరావు, రవి, షోరూం సిబ్బంది లెనిన్, రమేష్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలి

### ఏఎస్ఐ కృష్ణమూర్తి

### మునగాల మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన

మునగాల,మేజర్‌న్యూస్:సైబర్ నేరాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మునగాల ఏఎస్ఐ కృష్ణమూర్తి అన్నారు.మంగళవారం మునగాల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో మాట్లాడారు.జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరావుడిఎస్పీ ప్రకాష్,సిఐ వీర రాఘవులు ఆదేశాల మేరకు ఎస్,ఐ లోకేష్ ఆధ్వర్యం లో మండల వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సెల్ ఫోన్ ద్వారా విద్యార్థులు అపరిచిత వ్యక్తులకు డబ్బులు పంపించడం,ఆధార్ నంబర్,ఎకౌంట్,ఓటిపి నంబర్‌లు వంటివి చెప్పవద్దాన్నారు.సైబర్ నేరాలకు గురైన వారు 1930 నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు.మహిళల రక్షణ కు షీటీమ్స్ పని చేస్తున్నాయన్నారు.ఈకార్యక్రమం లో ప్రిన్సిపల్ సాయి ఈశ్వరీ,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ,కానిస్టేబుల్ నిరంజన్,పోలీసు కళా బృందం ఇంచార్జి యల్లయ్య,గోపయ్య,చారి,నాగార్జున,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్‌ఐసీ, బీఎస్‌ఎన్‌ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ.70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్థాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది. భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు.

సూర్య



# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చౌరస్తాలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. పోచంపల్లి శివారు లోని శాంతి నిలయం చిన్న పిల్లల అనాధ ఆశ్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నెలకు సరిపడే నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంగూరు కృష్ణ, గౌరవాధ్యక్షులు తడక వెంకటేశం, సార బాలయ్య, ఉపాధ్యక్షులు బొడిగె లింగం గౌడ్, మక్తాల వెంకటేశం గౌడ్, తడక గౌరీ శంకర్, సెక్రెటరీ రమేష్ గౌడ్, కోశాధికారి సురేష్, వంగూరి రాజు, సాహెష్, వేముల పాండు, నాగేష్, వంగూరి పాండు, గునిగంటి వెంకటేష్, ముప్పిడి శ్రీనివాస్, కొట్టం కరుణాకర్ రెడ్డి,హరి శంకర్,శెట్టి నాగరాజు, శెట్టి శ్రీనివాస్, గునిగంటి సుభాష్, నవీన్, ప్రసాద్, ధీరజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** భారత దేశంలో ఆంగ్లేయులను తరిమికొట్టి భారత దేశానికి స్వాతంత్రం తేవాలని ఆంగ్లేయులపై నిరంతరం పోరాటం చేసిన భారత స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం సుభాష్ చంద్రబోస్ 127వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్రం తెచ్చి భారత ప్రజలకు స్వేచ్ఛ వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు మర్రి రాము, బుంగ ఉప్పలయ్య, క్రిష్టయ్య, వెంకన్న, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల రూరల్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జన్మదినోత్సవం, జాతీయ



పరాక్రమ దినోత్సవాన్ని నేరేడుచర్ల హైస్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు నేతాటీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ మహోజ్వల భారత స్వాతంత్ర్య సమరంలో "నేతాజీ" విరోచిత పోరాటం చేశారని అన్నారు. "ఆజాద్ హింద్ ఫౌజ్" ద్వారా సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన పరాక్రమవంతుడని కొనియాడారు. అమరవీరుల త్యాగాల స్మరణతో విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.నరస కుమారి, పి. పద్మావతి, ఎం. సైదులు, కట్ట వెంకటేశ్వరావు, చల్లా ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, మాధవి, అన్నపూర్ణ, భవాని, స్రవంతి, రవి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, క ల్పన, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎంపీపీ మల్లెల రాణి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కలెక్టర్ వెంకట్రావును సూర్యాపేటలో ఎంపీపీ మల్లెల రాణి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ వెంకట్రావును సన్మానించి,



జ్ఞాపికనందజేశారు. మల్లెల బ్రహ్మయ్య, రెడ్లకుంట ఆలయ చైర్మన్ సాదినేని అప్పారావు, క్షత్రజ్ఞుడు పాల్గొన్నారు.

# పోలేపల్లి రాంనగర్‌లో గట్టు పీర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ లోని గట్టు పీర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు, తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహించినట్లు పడకంటి. జంగయ్య గౌడ్, దర్గా కమిటీ సభ్యులు, పోలేపల్లి రాం నగర్ ప్రజలు తెలిపారు. మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఫౌండేషన్ సభ్యులు మొగిలి. కిషన్ తదితరులు పాల్గొన్నారు. .ఈ దర్గా పూర్వకాలంలో నిర్మించబడివెనది..ఇది ఎంతో పవిత్రమైన దేవాలయం. కనుక 21.01. 2024 ఆదివారం నుండి 23. 1 2024 మంగళవారం వరకు గట్టు పేర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు..21 ఆదివారం రాత్రి 11 గంటల నుండి తెల్లవారితే 22వ తేదీ సోమవారం ఉదయం 5 గంటల వరకు పోలేపల్లి గ్రామపంచాయతీ నుండి గంధము వంటే పై భక్తజన సందోహంతో ఊరేగింపుగా వచ్చి దేవునికి భక్తులచే మొక్కులు తీర్చుకున్నారు.. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చివరి రోజు 23వ తేదీ మంగళవారం ఉదయం చిరాకులు (దీపారాధనలు) భక్తులు పాల్గొన్నారు. ఉర్సు కార్యక్రమంలో నిర్వాహకులు పడకండి జంగయ్య గౌడ్, ముజావర్ నిరంజన్, మాల్ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కర్నాటి నారాయణ

మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మునుగోడు మండలానికి చెందిన మల్లికార్జున పార బాయిల్డ్ మిల్లు యజమాని కర్నాటి నారాయణను ఏకగ్రీవంగా ఎఎన్నికయ్యారు.మంగళవారం జిల్లా కేంద్రంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైస్ మిల్లుల యజమానులు సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికలో జిల్లా అధ్యక్షుడిగారైస్ మిల్లుల యజమానులు కర్నాటి నారాయణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కొరకు నా వంతు ప్రయత్నం చేస్తానన్నారు.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## మునుగోడు పట్టణ అధ్యక్షుడు జీడిమడ్ల రమేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ మాదిగ జేఏసీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు జీడిమడ్ల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మంగళవారం గట్టుప్పల్ మండలం, తెరట్ పల్లి గ్రామానికి చెందిన పంతంగి అజయ్ తండ్రి శ్రీను అనే వ్యక్తి మాదిగ కులాన్ని దూషిస్తూ, మాదిగల ఆత్మ గౌవరం దెబ్బతినేలా మాట్లాడతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురుంచి కూడా ఫోన్లో అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. హేయమైన పదజాలంతో దుర్భాషలాడిన వ్యక్తి పై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకోవాలని పిర్యాదు చేశామని తెలిపారు. పిర్యాదు చేసిన వారిలో తెలంగాణ మాదిగ జేఏసీ మునుగోడునియోజకవర్గ ఇన్చార్జి మేడి చంద్రస్వామి, మండల అధ్యక్షులు అందుగుల కృష్ణ, పందుల సురేష్, మెడిశెట్టి రమేష్‌లు ఉన్నారు.

# క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు మంగళవారం క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతను స్నేహాభావాన్ని దేహదారూద్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అదే విధంగా విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, పీసీసీ సభ్యులు పిఏసీఎస్ చైర్మన్లు జాల నర్సింహా రెడ్డి, డాక్టర్ వెనుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు యూసుఫ్, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ చర్చి క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌లను చర్చి ఆవరణలో పాస్టర్ వి ఏసయ్య, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్యలు ఆవిష్కరించారు. పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య, బానోతు జగ్గు నాయక్, ప్రభుదాస్, గురునాథ్, మేరమ్మ, భాగ్యశ్రీ, శార, సునీత పాల్గొన్నారు.



### గుంటూరు కారం సినిమాలో విలన్లకు

# మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము

### పిడమర్తి భరత్




నూతనకల్, మేజర్‌న్యూస్ : మహేష్ బాబు కథానాయకుడిగా విడుదల అయిన గుంటూరుకారం సినిమాలో విలన్ లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టీ వారి పాత్రలను చెడుగా చూపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు పిడమర్తి భరత్ అన్నారు.మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ బూతు పాటని తక్షణమే సినిమాలో నుండి తొలగించాలని సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ మతి భ్రమించిందని, ప్రపంచ కమ్యునిస్టు విప్లవకారులు, మారిస్ట్ మహోపాధ్యాయుల పేర్లను ఈసినిమాలో విలన్స్ కి పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తనీ, శ్రామిక వర్గ సిద్ధాంతం దాస్ కాపిటల్ రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశాడనీ అన్నారు.అలాగే కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడనీ దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచాడనీ, అలాంటి మహానేతల పేర్లని గుంటూరుకారం సినిమాలో విలన్స్ కి పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం. సినిమాలో అసభ్యకరంగా రాసిన మడతకుర్చీ బూతు పాటను పెట్టడాన్ని పి డి ఎస్ యు తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు చేసిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వీటిని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో రహీం, సంతోష్, మల్లేష్, నరేష్ పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాస్ ఎన్నిక



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండల్ పరిధిలోని అనుముల గ్రామంలో తలపల్లి శ్రీనివాస్‌ను సోమవారం బహు జన్ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు యేకుల రాజారావు లిఅనుముల గ్రామానికి చెందిన తక్కెలపల్లి శ్రీనివాస్ ను జిల్లా (జాయింట్ సెక్రటరీ) సంయుక్త కార్యదర్శిగా నియమించిందుకు గాను పార్టీ జిల్లా అధ్యక్షుడుకు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన వంతు బాధ్యతగా పార్టీని సాగర్ నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొని అభినందించారు.

# మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదు

నల్లగొండ జిల్లా అర్బన్ న్యూస్: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి లేదని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యువసేన జిల్లా



అధ్యక్షుడు మామిడి కార్తీక్, ప్రధాన కార్యదర్శి పాదం అనిల్ తెలిపారు. మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి జిల్లా అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. సంక్షేమ పథకాలు సొంత పార్టీ నాయకులకే ఇప్పించుకున్నాడని విమర్శించారు. విద్యా, విద్యుత్ శాఖ మంత్రిగా పని చేసిన జగదీష్ రెడ్డి పేదలకు ఇండ్లు కట్టించిన దాఖలాలు లేవని, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆరోపించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేపపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక జగదీశ్ రెడ్డి విమర్శలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. గత పాలకుల అవినీతి, అక్రమాలు బయటపడుతుంటే మంత్రి కోమటిరెడ్డిపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, రంజిత్ కుమార్, సిద్దార్థ పాల్గొన్నారు.

# చంద్ర తేజ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



హాలియా, మేజర్‌న్యూస్ : అల్వాల ఎక్స్ రోడ్ గ్రామంలో డిసిపి వెంకటేశ్వర్లు రెండో కుమారుడు చంద్ర తేజ తెల్లవారుజామున హాట్ స్ట్రోక్‌తో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించని ఎడమ కాలువ మాజీ చైర్మన్ మల్లిరెడ్డి లింగారెడ్డి కాకునూరి నారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సహా కార్యదర్శి గౌని రాజా రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండునాయక్ ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షుడు సర్దార్ నాయక్ పాల్గొన్నారు.

# పెయింటర్ అమీర్‌అలిని సన్మానించిన అన్వరుద్దీన్



హాలియా, మేజర్‌న్యూస్ : పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సేవరంగంలో నందమూరి లక్ష్మి పార్వతి చేతుల మీదుగా పుడమి రత్న విశిష్ట సేవ పురస్కారం అందుకున్న మదారిగుడం గ్రామానికి చెందిన పెయింటర్ అమీర్ అలిని పూలమాలతో ఘనంగా సన్మానించిన ఐఎన్టియుసి నియోజకవర్గ అద్యక్షులు షేక్ అన్వరుద్దీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అమీర్ అలిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ ఖదీర్, జానిపాష, షఫి, జలీల్, యాసిన్, జాని, ఇంతియాజ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్: ఈ నెల 28న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటి విస్తృత సమావేశం పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గోని జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్ కుమార్, పుట్ట రాములు, పి. జయసుధ, కడేరు రవి కుమార్, రామకృష్ణ రెడ్డి, టీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

### నెమ్మాది వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా కార్యదర్శి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 16న బిజెపి కార్మిక, కర్షక వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగు కార్మిక పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాల బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వరుల పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మంగళవారం సివిల్ సై హమాలీ కార్మికులతో నెమ్మాది మాట్లాడుతూ బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చిన త ర్వాత కార్మిక పారిశ్రామిక రంగాన్ని పూర్తిగా దెబ్బ తీసిందన్నారు. నూటికి 65 శాతం వ్యవసాయం పై ఆధారపడి జీవించే రైతుల, వ్యవసాయ కూలీలు, హమాలీ రంగం, వ్యవసాయ మార్కెట్ లో వివిధ రకాల ఉద్యోగులు తమ ఉపాధి కోల్పోయే పరిస్థితులను కేంద్రం తీసుక వచ్చి వ్యవసాయ చట్టాలు తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే సృష్టి కర్తలు అన్న సంగతీ మరచి పెట్టుబడిదారులే సంపద కు మూల కారణం అని చెప్పడం సిగ్గు చేటు అన్నారు. కార్మికుల కు కనీస వేతనం ఇవ్వాలని, లేబర్ కోడు లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే ప్రయత్నం ఆపాలని, దేశాన్ని, దేశ రాజ్యాంగ హక్కులను కాపాడాలని కోరుతూ కార్మిక రైతు వ్యవసాయ సంఘాలు పెద్ద ఎత్తున ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా పారిశ్రామిక గ్రామీణ బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందని, బంధుకు అన్నీ రాజకీయ, కార్మిక ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘము అధ్యక్షుడు యేసు, అమ్మయ్య, నవీన్, వెంకన్న, శ్రీను, ప్రవీణ్ తదితరలు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే ధ్యేయంగా విధి నిర్వహణలో పోలీసులు ముందుండాలి

### నల్గొండ డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి

## పెండింగ్ కేసులను తొందరగా పరిష్కరించాలి

## మునుగోడు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజల రక్షణే ధ్యేయంగా విధి నిర్వహణలో పోలీసులు ముందుండాలి అని నల్గొండ డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్ లు తనిఖీలో భాగంగా మంగళవారం మునుగోడు పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను, దస్త్రాలను, పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది చేత గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పరేడ్ చెప్పటారు. ఈ కార్యక్రమంలో చండూర్ సీఐ వెంకటయ్య, ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆహారభద్రత కోసం... అందరూ కలిసి

## ఆహార భద్రత .. అవగాహన.. అంశాలలో రెస్టారెంట్ నిర్వాహకులకు శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఎఐ) హైదరాబాద్ చాప్టర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఆహారభద్రతా విభాగం, ఎఫ్ఎస్ఎఐకి చెందిన ఫోస్టాక్ (ఎఫ్ఒఎస్టిఎసి) లతో కలిసి ఆహార భద్రత శిక్షణ, అవగాహన.. అంశాలలో రెస్టారెంట్ నిర్వాహకులకు బేగంపేట లోని ఐహెచ్ఎం శ్రీ శక్తిలో అవగాహనశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. దశలవారీగా జరుగనున్న ఈ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన మొదటి సెషన్లో శానిటరీ హైజీనిక్ పద్ధతులపై 100 మంది ఫుడ్ హ్యాండ్లర్ల శిక్షణ అందించారు. శిక్షణలో నగరానికి చెందిన 40కి పైగా బ్రాండ్ల సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి (ఆరోగ్య ) విభాగ అధికారి బాలాజీ రాజు మాట్లాడుతూ ఎఫ్ఎస్ఎస్ఎఐకు చెందిన ఫోస్టాక్ శిక్షణా కార్యక్రమం అమలు చేయడంలో, రెస్టారెంట్ పరిశ్రమకు చెందిన ఆహార నిర్వహణదారులకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రేటర్ పరిధిలో ఆహార భద్రతను మెరుగుపరచడానికి ఎన్ఆర్ఎఐ హైదరాబాద్తో కలిసి పని చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఎఐ హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ సంపత్ తుమ్మల మీడియాతో మాట్లాడుతూ స్థానికంగా ఆహారభద్రత ప్రమాణాలు పెంపొందించే దృష్ట్యా హైదరాబాద్ చాప్టర్ సభ్యులకు ఈ శిక్షణాతరగతులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. అదే సమయంలో ఎన్ఆర్ఏఐ హైదరాబాద్ చాప్టర్కు చెందిన రెస్టారెంట్ యజమానులు తమ సిబ్బందికి ఈ శిక్షణను తీసుకోవడం తప్పని సరన్నారు. జిహెచ్ఎంసి ఆరోగ్య విభాగ ప్రతినిధులు, ఫోస్టాక్ (ఎఫ్ఒఎస్టిఎసి ) ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారి సుదర్శన్ రెడ్డి కూడా హాజరైన అవగాహన కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న పులువురు ఫుడ్ హ్యాండ్లర్లకు పోస్టాక్ ధృవీకరణ సర్టిఫికెట్స్ను అందజేశారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ దేశ డైమండ్ ట్రైనర్ డాక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో ఎన్ఆర్ఎఐ హైదరాబాద్ చాప్టర్ హెడ్ సంపత్ తుమ్మల, ఎన్ఆర్ఎఐ నేషనల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు ఫ్యూజన్ 9 నిర్వాహకులు శంకర్ కృష్ణమూర్తి, ఎన్ఆర్ఎఐ నేషనల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ ఎన్ఆర్ఎఐ చాప్టర్ సెక్రటరీ సేజ్ ఫార్మ్ కేఫ్ నిర్వాహకులు కవితా మంత, ఎన్ఆర్ఎఐ చాప్టర్ జాయింట్ సెక్రటరీ యుఫోరియా బేకరీ నిర్వాహకులు ఫైసల్ తయబ్బాలిలు సెషన్ పాలుపంచుకున్నారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీ (ఓఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళా రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ

### ఉస్మానియా మెడికల్ కాలేజీ (ఓఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళా రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ





హైదరాబాద్, 23 జనవరి 2024: ఉస్మానియా మెడికల్ కాలేజీ (ఓఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళా రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పూలతో అలంకరించిన రథంపై డాక్టర్ శశికళను ఊరేగించారు. దీంతో విద్యార్థులు డప్పుల దరువులతో చేసిన హడావిడితో ఆ వాతావరణం కోలాహలంగా మారింది. 'ధన్యవాదాలు మేడమ్' 'లవ్ యూ మామ్' అంటూ విద్యార్థులు మేడమ్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ముప్పై రెండేళ్ళ ప్రభుత్వ సర్వీసులో కళాశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ డాక్టర్ శశికళ వంటి అంకితభావం గల వ్యక్తులను చూడటం అరుదన్నారు. ఐదున్నర సంవత్సరాల ప్రస్థానంలో కళాశాల మౌలిక సదుపాయాలకు అవిశ్రాంతంగా సహకరించారని తెలిపారు. ఓఎంసీ ప్రాంగణంలో అంతర్గత రోడ్లు, వ్యాయామశాల, క్యాంటీన్, బ్యాంక్,బ్యాడ్మింటన్ కోర్ట్ తదితర అనేక సౌకర్యాలను కల్పించడంలో ఆమె వ్యక్తిగత వనరులను కూడా ఉపయోగించారని పేర్కొన్నారు. ఆమె అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. కళాశాల రేటింగ్ను పెంచడానికి తీవ్రంగా ప్రయత్నించారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళా రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవడానికి గల కారణాలను వివరించారు. ప్రభుత్వ సేవలో బ్యూరోక్రాటిక్ రెడ్ టేపిజం విధించిన పరిమితులను వివరించారు. వీఆర్ఎస్ తీసుకొని, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కొనసాగించే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థుల నుంచి వచ్చిన ప్రేమాభిమానాలకు పులకించిపోయారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె భర్త, అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ బ్యూరోక్రాటిక్ సవాళ్లను నావిగేట్ చేయడంలో ఆమె దృఢత్వం ఎనలేనిదన్నారు. ఉస్మానియా వైద్య కళాశాలకు డాక్టర్ శశికళ చేసిన సేవలు అపారమన్నారు. ఈ సందర్భంగా హరిచందన అనే విద్యార్థిని మాట్లాడుతూ 'అమ్మా, మీరు ఈ రోజు స్టేజ్పై నుంచి వెళ్లిపోతుంటే, ఈ కాలేజీలో కొంత భాగం, మా హృదయాల్లో కొంత భాగం వెళ్లిపోతున్నట్లు అనిపిస్తుంది' అని అన్నారు. ఈ సందర్భంగా సాయి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా చరిత్ర పుస్తకంలో డాక్టర్ శశికళా రెడ్డి మామ్ అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2017 బ్యాచ్కి చెందిన డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ 'శిలని ఒక శిల్పి భగవంతునిగా తీర్చిదిద్దినట్లే అమ్మా మీరు మమ్మల్ని విలువైన వైద్యులుగా తీర్చిదిద్దారు' అని అన్నారు.

## జిల్లాలోని శిశు సంరక్షణ కేంద్రాల్లోనున్న పిల్లలకు కావల్సిన సర్టిఫికెట్ల కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని శిశు సంరక్షణ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు అవసరమైన కుల,జనన,ఆధార్,సదరం,ఆర్ఫాన్,సర్టిఫికేట్లను త్వరగా జారీ చేయాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాలను ప్రత్యేకంగా చేర్పాటు చేయడం జరిగిందని,ఈ కేంద్రాలు సోమవారంనుంచి ఈనెల 27వ తేదివరకు యూసుఫ్గూడలోని శిశు విహార్లో సర్టిఫికేట్ల జారీకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రానికి హైదరాబాద జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి విచ్చేసి లాంఛనంగా జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చాలా మంది పిల్లలకు ఇప్పటివరకు జనన,కుల,ఇతర సర్టిఫికేట్లు లేవని,సర్టిఫికేట్లజారీకోసం సంబంధిత శాఖల అధికారులతో ఈ కేంద్రాల్లో టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మనం జారీచేసే సర్టిఫికెట్లు చాలా విలువైనవని, దానిపై మనమందరం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,త్వరగా జారీ చేయాల్సిన అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి,ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆయన చెప్పారు. తానే స్వయంగా సర్టిఫికెట్ల జారీని పర్యవేక్షించి, త్వరగా జారీ చేయడానికి అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టరు మధుసూదన్,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో రవికుమార్, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్రావు,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆశన్నతోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 'గాంధీ'లో జేబుదొంగలతో రోగుల పరేషాన్

-ముషీరాబాద్,మేజర్న్యూస్ : గాంధీ హాస్పటల్కు పేదలు,మధ్యతరగతి వారు వైద్యం కోసం వెళ్తుంటారు.మూల్గే నక్కపై తాటిపండుపడ్డ చందాన అసలే పేదలు...వారి జేబులు ,తెచ్చుకున్న కవర్లలో మనీ బ్యాగులు కొట్టేస్తున్న జేబుదొంగలు పెరిగారు.జేబుదొంగలు వైద్యంకోసం క్యూల్లో నిల్చున్న వారి నుండి డబ్బులు కొట్టేస్తున్నవైనం బాధకల్గిస్తుంది.ఆందోళన కల్గిస్తుంది.సీసీ కెమెరాల్లో చూడమని రోగులు కోరుతున్నా సిబ్బంది నిర్లక్ష్యంగాసమాధానం ఇవ్వడం దారుణమని బాధితులు వాపోతున్నారు.అసలే గాంధీ హాస్పటల్.ఎక్కడ ఏ సేవలు అందుతున్నాయో తెలియక,వైద్యం కోసం ఆరాపడుతున్న రోగులు అయోమయంలో ఉన్న సందర్భంలో వారు తెచ్చుకున్నకవర్లను కట్చేసి,లేదాపర్సులు దొంగిలించి దొంగలు రోగులను కొల్లగొడ్తున్నారు.పైసలు లేక ఉచిత వైద్యానికి వచ్చిన రోగులు జేబులు గుల్లై లబోదిబో మంటున్నవైనం గాంధీ హాస్పటల్లో కన్పిస్తుంది.అధికారులు తగు నిఘా, రక్షణ కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

## చర్లపల్లిలో ఘనంగా నేతాజీ 127వ జయంతి వేడుకలు



కాప్రా,మేజర్న్యూస్ : దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర ఎంతో విలువైనదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు మన్మోహన్ రెడ్డి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా మంగళవారం చర్లపల్లి డివిజన్ పెద్ద చర్లపల్లి బస్టాప్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రాహానికి పార్టీ నాయకులతో పాటు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ బ్రిటీష్ సైన్యాన్ని ధైర్యంగా ఎదురుకుని దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. దేశం కోసం యువతతో ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి పోరాడిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి, బి, అనంద్ రాజుగౌడ్, ఎమ్, మల్లేష్, బి, ప్రేమ్ కుమార్ గౌడ్ గౌడ్, బి.అబినయ్, శివగౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్న్యూస్ : కొమురవెల్లి మల్లన్న స్వామి ఉత్సవాల్లో భాగంగా కొండ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో సోమవారం హైదరాబాద్ సిటీ అంబర్ పేట కి చెందిన బోయిన సాయి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవుల ధూం ధాం కార్యక్రమానికి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ , ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

## సీసి రోడ్డు అభివృద్ధి పనులకు మాగంటి గోపీనాథ్ శంకుస్థాపన



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని సుల్తాన్నగర్లో 24.5 లక్షల నిధులతో చేపట్టనున్న సీసి రోడ్డు నిర్మాణ పనులకు బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ బస్తీ కాలనీలుగా అభివృద్ధి చెందాలన్న సంకల్పముతో కార్యచరణలు రూపొందించి కొత్త వాటర్ పైప్లైన్, సీసి రోడ్ల నిర్మాణం అలాగే నాలాల అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శాఖ డీఈ రామచందర్ రాజు, వర్క్స్ ఇన్స్పెక్టర్ శుఖర్, పార్టీ డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, నేతలు జావిద్, మజర్, రహీం, ఫజల్, వహీద్, అజీం, సర్ధార్, శ్రీకాంత్, బాలకృష్ణ, మహిళా నాయకురాలు కళ్యాణి, ఉష , సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## హోవార్డ్ డెలాఫీల్డ్ ఇంటర్నేషనల్ గేమ్‌చేంజర్స్ 2024లో డిజిటల్ గేమ్‌ల జీవితాన్ని మార్చే శక్తి ప్రదర్శన

హైదరాబాద్: మేజర్ న్యూస్: హోవార్డ్ డెలాఫీల్డ్ ఇంటర్నేషనల్, ప్రవర్తనా అంతర్దృష్టులు, వాణిజ్య నైపుణ్యం మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను సమగ్రపరిచే ఒక మహిళ యాజమాన్యంలోని మార్గదర్శక బృందం, జనవరి 18న న్యూ ఢిల్లీలోని ది క్లారిడ్జ్ గేమ్చేంజర్స్ 24ని నిర్వహించింది. ఈ మైలురాయి ఈవెంట్ యూసైడ్ నిధులతో అవార్డ్-విన్నింగ్ గేమ్, గో నిషా గో, 15-19 ఏళ్ల వయస్సు గల బాలికలలో వారి పూర్తి సామర్థ్యాన్ని గ్రహించేందుకు వారిలో జ్ఞానం, ప్రవర్తనలను రూపొందించడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపింది. గేమ్లో తల్లిదండ్రులతో చర్చలు, ఋతుస్రావం, సమ్మతి, గర్భనిరోధకం, ఆహ్లాదకరమైన మరియు ఇంటరాక్టివ్ మార్గంలో ముందస్తు వివాహాన్ని ఆలస్యం చేసే ఐదు స్థాయిలు ఉన్నాయి. ఈ అధ్యయనం పాట్నా, జైపూర్, ఢిల్లీలో సుమారు 2000 మంది బాలికలను చేర్చుకుంది. ఈ ప్రాంతాలు బాల్య వివాహాలు, గర్భం యొక్క అధిక రేట్లు ఉన్న ప్రాంతాలను సూచిస్తాయి, ఇది బాలిక విద్య, వృత్తి మరియు జీవిత సామర్థ్యాలకు అంతరాయం కలిగించవచ్చు. హెచ్డిఐ సహ-వ్యవస్థాపకురాలు, జార్జ్ మాసన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ మరియు గో నిషా గో వెనుక ఉన్న దూరదృష్టి గల డాక్టర్ సుసాన్ హోవార్డ్ ఇలా పంచుకున్నారు, మొత్తం టేక్అవే ఏమిటంటే, సరదాగా మరియు ఇంటరాక్టివ్ గేమ్లు సవాలు లేదా తపన ద్వారా నేర్చుకోవాలనే ప్రేరణ, కోరికను సక్రియం చేయగలవు. , 'పుష్-పుల్' వైరుధ్యాలను అనుకరించండి, సురక్షితమైన స్థలంలో ఎంపికలను అనుభవించడానికి ఆటగాళ్లను అనుమతించండి. అంతేకాకుండా, గేమ్లలోని వనరులను అన్వేషించడానికి, నిజ జీవితంలో ఉపయోగించడానికి ఉత్పత్తులు మరియు సేవలను ప్రయత్నించడానికి గేమ్లు ఆటగాళ్లను ప్రేరేపించగలవు. చివరగా, గేమ్లు 'రీప్లే' ఎంపికతో గేమ్లోని విజయాలు మరియు వైఫల్యాల ద్వారా నిజ జీవితంలో విశ్వాసాన్ని ప్రేరేపించగలవు. భారతదేశపు కంట్రీ డైరెక్టర్ కవితా




అయ్యగారి, గో నిషా గో గూగుల్ ప్లే స్టోర్లో ఉచితంగా లభిస్తుంది మరియు జూలై 2022లో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 300,000 డౌన్లోడ్లతో దాని ప్రజాదరణ పెరిగింది. ఇది ప్రస్తుతం ప్లే స్టోర్లో 4.5 వినియోగదారుల రేటింగ్ను కలిగి ఉంది, ఇది దాని ఆకర్షణీయమైన, ప్రభావవంతమైన కంటెంట్కు నిదర్శనం. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ జోయా అలీ రిజ్వీ మాట్లాడుతూ, గో నిషా గో అనేది యుక్తవయస్సు, యువకులను మించిన జ్ఞానంతో సాధికారత సాధించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది. వర్చువల్ ప్రపంచం. ఈ జ్ఞానం సానుకూల ప్రవర్తనకు మద్దతు ఇస్తుంది మరియు వారిచే సమాచారం తీసుకునే నిర్ణయం తీసుకుంటుంది.

## శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గాల్బవీధి భక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పురానాపూల్‌లోని గాల్బవీ ధిలోగల చారిత్రాత్మకమైన శ్రీ పాండురంగస్వామి దేవాలయంలో అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను పురస్కరించుకుని సోమవారం బి.ఆర్.ఎస్. నేత పుస్తే శ్రీకాంత్,అధ్యక్షులు విష్ణు గౌడ్,టి. రంజీత్ సింగ్,సందీప్ గౌడ్,మహేష్ యాదవ్,సాయి గౌడ్,నందులాల్ సింగ్,మహేష్ పునరియా,టి. రాజేందర్ తదితరులు పాల్గొని శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట నిర్మాణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం జియాగూడ ఇమాంపురాలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధి ప్రత్యేకంగా మధిర సత్యనారాయణను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో సంఘం ప్రతినిధులు ఆర్. బాలకిషన్,డి. సంతోఫ్‌కుమార్,డి. లక్ష్మినారాయణ,నవ భారత సంఘం ప్రతి నిధులు ఆర్. బాలకిషన్, డి. సంతోష్‌కుమార్,డి .సంతోష్‌కుమార్, డి. లక్ష్మినారాయణ,యం. మహేష్‌బాబు,వై. యాదయ్య,జి. వినయ్‌కుమార్,వి. నర్సింగ్ రావు,ఎం. దర్శాన్ ,సి. నర్సింగ్‌రావు తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లా ట్రోబ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మహీంద్

### సివిల్ ఇంజినీరింగ్లో విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: – సివిల్ ఇంజనీరింగ్లో విద్యార్థులకు విద్యా అవకాశాలను పెంపొందించడంలో భాగంగా మహీంద్రా విశ్వవిద్యాలయం, లా ట్రోబ్ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియా ఒక అవగాహన ఒప్పందం (ఎంఒయు )పై సంతకం చేశాయి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం విద్యార్థులకు విద్యా అవకాశాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థులకు లా ట్రోబ్ యూనివర్శిటీలో తమ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం యొక్క చివరి రెండు సంవత్సరాలను పూర్తి చేయడానికి ప్రత్యేకమైన అవకా శాన్ని అందిస్తుంది. ఈ భాగస్వా మ్యంలో భాగంగా, కార్యక్రమంలో పాల్గొనే మహీంద్రా విశ్వవిద్యాలయ విద్యా ర్థులకు లా ట్రోబ్ విశ్వవిద్యాల యం సంవత్సరానికి ఎయుడి 9500 విలు వైన స్కాలర్షిప్లను అందిస్తుంది. మహీంద్రా యూని వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ , సివిల్ ఇంజినీరింగ్ పరిశోధన , ఆవిష్కరణ రంగంలో భావి నాయకులను పెంపొందించే దిశగా మా ప్రయత్నాలలో ఈ ఎంఓయూ ఒక ముఖ్యమైన మైలురాయని అన్నారు. లా ట్రోబ్ విశ్వవిద్యాలయం యొక్క బ్యాచిలర్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ (ఆనర్స్) ప్రోగ్రామ్ ఇంజనీర్స్ ఆస్ట్రేలియాచే గుర్తింపు పొందింది. లా ట్రోబ్ యూనివర్శిటీలో ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ హొస్సామ్ అబుయెల్-నాగా మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం అద్భుతమైన అవకాశాలను తెరిచింది. ఈ రెండు విశ్వవిద్యాలయాలకు విలువైన క్రాస్-కల్చరల్ ఎక్స్ఛేంజ్ మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. డా. మోనికా కెన్నెడీ, సీనియర్ ట్రేడ్ ఇన్వెస్ట్మెంట్ కమీషనర్ మాట్లాడుతూ మహీంద్రా విశ్వవిద్యాలయం, లా ట్రోబ్ విశ్వవిద్యాలయాల మధ్య ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశం మరియు ఆస్ట్రేలియా మధ్య విద్య , సాంస్కృతిక సంబంధాలను పెంపొందించాలనే నిబద్ధతకు ఉదాహరణ. ఇది విద్య మరియు పరిశోధన సహకారాలకు అవకాశాలను తెరుస్తుంది అని అన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలి : డిఆర్ఓ వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటచారి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటచారి పాల్గొని ప్రసంగిస్తూ ఏప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని,వివిధ మండలా తహసిల్దార్లతో మాట్లాడి వారి పరిధిల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 27 ఆర్జీలు వచ్చాయని,వాటిలో గృహ నిర్మాణ శాఖకు 15,ఇతర శాఖలకు సంబంధించి 12 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో ఎం.సూర్యప్రకాష్‌తోపాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గోడేకిఖబర్‌లో గల శ్రీసంకట హరణ్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలో శ్రీరాముడి మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళ్‌హాట్ గోడేకిఖబర్‌లోగల చారిత్రాత్మకమైన శ్రీ సంకట హరణ్ హనుమాన్ దేవాలయంలో ఆలయ పూజారి అమిత్ వ్యాస్ ఆధ్వర్యంలో సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పురవీధులగుండా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి అమిత్ వ్యాస్ భక్తులందరికి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.

## వనస్థలిపురం ఫేస్ - 2లో శ్రీ రామచంద్రమూర్తి ప్రత్యేక పూజా కార్యక్రమం

### పాల్గొన్న కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః లోక కళ్యాణం కోసం అయోధ్యలో అందాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ రామ అసోసియేషన్ వారి సౌజన్యంతో వనస్థలిపురం ఫేస్ – 2లోని సాయి కృప క్లాత్ సెంటర్ దగ్గర నిర్వహించిన శ్రీ రామ చంద్రమూర్తి ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీల వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. విశేషంగా హాజరైన భక్తులు ఆ జగదాబిరాముడు వచ్చిన సంరద్భంగా ఐదు దీపాలు వెలిగించి భారీ ఎత్తున బాణా సంచా కాల్చి మళ్లీ దీపావళి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తడకమళ్ల విజయ్‌కుమార్, వనస్థలిపురం డివిజన్ బిజెపి సెక్రటరీ గంగాపురం రామాంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగాపురాలోని శ్రీమహదేవ్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొల్లూరు పవన్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను పురస్కరించుకుని సోమవారం ఆగాపురాలోగల శ్రీమహదేవ్ హనుమాన్ దేవాలయంలో బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి మహా హారతి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరికి ప్రసాదాలను అందజేశారు.

సూర్య



# నకిలీ పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల స్వాధీనం

### పట్టుచీరల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ కాంప్లెక్స్‌లో మంగళవారము డిప్యూటీ డైరెక్టర్ స్టేట్ లెవెల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఎం వెంకటేశం పట్టు చీరల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 12 దుకాణాల్లో నకిలీ ఇక్కత్ వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. 28 వస్త్రాలను శాంపిల్‌కి పంపించనున్నట్లు వారు తెలిపారు. చేనేత పరిరక్షణ చట్టం సెక్షన్ 6 ప్రకారం నకిలీ ప్రింటెడ్ వస్త్రాలను స్వాధీనం చేసుకుని 12 దుకాణాల్లో యజమానులకు నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత ఇక్కత్ వస్త్రాలకు నకిలీ ప్రింటెడ్ వస్త్రాలతో చేనేత పరిశ్రమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. దుకాణదారులు నకిలీ ప్రింటెడ్ వస్త్రాలను గుర్తించాలని, వాటిని అమ్మకదారులు కొనుగోలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలుదారులు చేనేత ఇక్కత్ వస్త్రాలను కొనుగోలు చేసేటప్పుడు వస్త్రాలపై ఉన్న హ్యాండ్లూమ్ లోగోను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి విద్యాసాగర్, జయరాజ్, డివోలు ప్రసాద్, ప్రవీణ్, సంధ్య, ఎడిఓలు అనిల్, సాయి, షకీల్ ఉన్నారు.

# విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

### ఎంఈఓ రాములు నాయక్

నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించగా ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థుల ఆసక్తిని గుర్తించి వారిని ఆ రంగంలో అభివృద్ధి చెందడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అయోధ్య, పులుసు శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, మల్లయ్య, పివిఆర్ చారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### కోల్ ముంతల్ పహాడ్ సర్పంచ్ రవి నాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల్ ముంతల పహాడ్ సర్పంచ్ రమావత్ రవి నాయక్ కోరినారు. దేవరకొండ శాసనసభ్యులుగా ఎన్నికైన గిరిజన ముద్దుబిడ్డ నేనావత్ బాలునాయక్‌కు అపూర్వ అనుభవం ఉన్నదని ఆయన రాజకీయ ప్రస్థానం విద్యార్థి దశ నుండే నాయకత్వాలు వహించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐలో కూడా నాయకత్వం వహించారని, జడ్పీటీసీగా, మాజీ శాసన సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్ అనుభవంతో, అధికాం అడ్మినిస్ట్రేషన్ అనుభవంతో అన్ని రకాలైన అర్హతలు కలిగి ఉన్నారని రాష్ట్ర గిరిజన మంత్రిగా దేవరకొండ శాసన సభ్యులైన నేనావత్ బాలునాయక్ రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజన కోటలోనైన స్థానం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇంత అనుభవం కలిగిన బాలు నాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించడానికి అడ్డు ఏముందని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలో అధికంగా దేవరకొండ నియోజకవర్గం లోని గిరిజన తెగలు అధికంగా జీవనం సాగిస్తున్నాయి అని, ఇక్కడ గతంలో ఆడపిల్లను అమ్ముకొని జీవనం సాగించాలని, దేవరకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే వెనుక బడ్డ ప్రాంతంగా ఉందని ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించి దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కోల్ ముంతల పహాడ్ సర్పంచ్ రామావత్ రవి నాయక్ కోరినారు.

# కుర్మేటి పెద్ద రాములు మృతి బాధాకరం

### సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో మంగళవారం కుర్మేటి పెద్ద రాములు మృతి బాధాకరం అని గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమ్మదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. రాములు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ కురుమేటి. బజారు, గౌని జంగయ్య,ఉప సర్పంచ్ పెంటమల జంగయ్య, వార్డ్ నెంబర్స్ పోలమోని అయోధ్య, కొండ్రెడ్డి రాములు,గ్రామ పెద్దలు కుర్మేటి .బీమయ్య,చిన్న. రాములు, ముత్యాలు,గోరటి. రాములు,కంబాలపల్లి. లాలయ్య పాల్గొన్నారు.

# కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలి



మోత్కూర్, మేజర్ న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో విద్యార్థులకు కళాశాల వసతి గృహం ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్, వనం రాజు కోరారు. మంగళవారం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులకు రావాల్సిన 5700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థులకు అన్ని రూట్లల్లో సరిపడా బస్‌లు నడిపించి వార్షిక పరిక్షలకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నిఖిల్, చైతన్య, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

### నాంపల్లి మండలంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పర్యటన

# పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



నాంపల్లి, మేజర్‌న్యూస్ : మునుగోడ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం నాంపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. కేతపల్లి, మేళ్లవాయి, పకీర్‌పూర్, శుంకిశాల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన పలు గ్రామ పంచాయితీలలో పలు మార్పులు చేయటంతో పాటు కాంపౌండ్ వాల్ ఉండేలా రీడిజయిన్ చేసి ఎస్టిమేషన్ వేసి పంపివ్వండి అని అధికారులను ఆదేశించారు. శుంకిశాల గ్రామ పంచాయితీ భవనానికి స్థలాన్ని ఇచ్చిన దాత యుగేంధర్ రెడ్డిని ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం బండతిమ్మాపురం వద్ద 2 కోట్ల 93 లక్షల వ్యయంతో నిర్మించే హై లెవెల్ వంతెన కు శంకుస్థాపన చేశారు. పస్నూర్‌లో పిహెచ్‌సి సబ్ సెంటర్ నూతన భవనాన్ని, అదే విధంగా కీ॥శే. పోగుల గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య ప్రస్తుత సర్పంచ్ పోగుల దివ్య చే నిర్మించిన బస్ షెల్టర్‌ను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో గ్రామాల వారిగా రివ్యూ మీటింగ్‌లు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఆయన వెంట జడ్పిటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపిపి శ్వేత, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జిల్లా నాయకులు ఎరెడ్ల ర ఘుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కొమ్ము భిక్షం, పూల వెంకటయ్య, పానుగంటి వెంకన్న గౌడ్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : అడవిదేవుల పల్లి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. అధికారులతో మాట్లాడి మండల పరిధిలోని వివిధ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులపై, పూర్తి చేసిన పనులపై రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలం పట్టణానికి దూరంగా, ఉన్నందు వలన ఇక్కడి ప్రజలకు విద్య, వైద్యం విషయంలో ఎటువంటి ఇబ్బందీ రాకుండా చూడాలని అన్నారు. అలాగే ఇక్కడ మంచి నీటి కొరత ఎక్కువగా ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. కావున రాబోయే వేసవి కాలంలో మంచి నీటికి సమస్య రాకుండా చూడాలని అన్నారు. ఈ మండలంలోని అనేక గ్రామాల్లో కరెంట్ కోత కూడా అధికంగా ఉంది. దానికి కూడా తొందరలో చెక్ పెట్టాలని అన్నారు. గత ప్రభుత్వంలో మాత్రం పార్టీలు ముఖ్యం కాదు, ప్రజలే ముఖ్యం... ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కోసం అధికారులు కూడా పని చేయాలని అన్నారు. అదే విధంగా గ్రామస్తుల విన్నపం మేరకు వీలైనంత త్వరలోనే సంబంధిత మంత్రి తో మాట్లాడి దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పూర్తి చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

